# 4,600 కోట్లతో మిర్యాలగూడ అభివృద్ధి

- మరోసారి అవకాశం ఇవ్వండి
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 31: గత పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలోకి దూసుకెళ్లిందని, సీఎం కేసీఆర్ పాలన ఒక స్వర్ణయుగమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ 2014కు ముందు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి ఉండేదని, ఉద్యమ రథ సారధిగా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై నమ్మకంతోనే ప్రజలు ఆయనకే పట్టం కట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలను జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్లిన దార్శనికుడు సీఎం కేసీఆర్ అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పదేండ్ల కాలంలో రూ.4,600 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌ను రూ.30వేల కోట్లతో నిర్మిస్తున్నామని, ఇది పూర్తయితే 4 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పవర్ ప్లాంట్‌లో స్థానిక యువతకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని 200 పడకల స్థాయికి అప్‌గ్రేడ్ చేసుకున్నామని, అందులో భాగంగా రూ.16కోట్లతో భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. భవన నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని వివరించారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో యువత అత్యధికంగా ఉన్నారని వీరి కోసం మిర్యాలగూడలో మెడికల్ కళాశాల, ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. పట్టణంలో పాల్‌టెక్నిక్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల, మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. 54,001 మంది రైతులకు రైతుబంధు అందిస్తున్నామని, మృతిచెందిన 798 మంది రైతుల కుటుంబాలకు రైతుబీమా పథకం కింద రూ.39.90కోట్లను అందచేశామన్నారు. 3,139 మందికి సీఎం సహాయనిధి ద్వారా రూ.14,56,91,500 అందించినట్లు చెప్పారు. కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ పథకం కింద 5,263 మందికి రూ.52,66,10,160 అందించినట్లు తెలిపారు. ఆసరా పింఛన్ల ద్వారా 22,628 మందికి చేయూతనందించి ఆదుకొంటున్నామని చెప్పారు. రూ.56కోట్లతో 12 చెక్‌డ్యాంల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఐదు ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి రూ.1000 కోట్లు మంజూరు చేయగా మూడు ఎత్తిపోతల పథకాలు పనులు వేగంగా సాగుతున్నాయని, మరో రెండు టెండర్ దశలో ఉన్నాయని, వీటి నిర్మాణం పూర్తయితే 50వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. సభలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు చైతన్య, నల్లమోతు సిద్ధార్థ, జడ్పి కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, అన్నభీమోజు నాగార్జునాచారి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బాబయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**

★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# భాస్కర్‌రావు గెలుపుతోనే మిర్యాలగూడ అభివృద్ధి

- లక్ష ఓట్ల మెజార్టీతో ఆశీర్వదించండి
- బీఆర్ఎస్‌తోనే సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు
- యాదాద్రి పవర్ ప్లాంట్‌లో స్థానికుల ఉద్యోగాలకు భరోసా
- కళాభారతి భవనమే ఆయన ఆలోచనకు దర్పణం
- భాస్కర్‌రావు నా కుడిభుజం లాంటోడు... నిరంతరం ప్రజల కోసమే ఆయన తపన
- భారీ మెజార్టీ ఇవ్వండి.... అభివృద్ధి బాధ్యత నాదే
- మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



సీఎం కేసీఆర్‌కు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్31(నమస్తే తెలంగాణ) : మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన భారీ బహిరంగసభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం కేసీఆర్ ప్రభుత్వ అభివృద్ధి పథకాలతో పాటు విపక్షాలపై పదునైనా విమర్శనాస్త్రాలు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... 'మీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు చాలా హుషారు... ఆయనకు ఇమాందారీగా పనిచేయడమే తెల్సు. ఇన్ని సంవత్సరాల్లో ఒక్క రోజు కూడా ఆయన వ్యక్తిగత పని అంటూ నా వద్దకు రాలేదు. ఎప్పుడొచ్చినా... అది మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి లేదా మంచినీరు లేదా సాగు నీటి సమస్యలే. లేదంటే మా దగ్గర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కావాలి' అనే వారని వివరించారు. చెక్ డ్యామ్ కావాలి, లిఫ్ట్ కావాలని వస్తుంటే ఏకంగా మా కార్యదర్శులు... భాస్కర్‌రావు రాగానే తుంగపాడు బంధం అని గుర్తు చేసేవారంటూ చమత్కరించేవారని చెప్పారు. స్వయంగా రైతు కాబట్టి ఆయకట్టు రైతుల సమస్యలపైనే ఎప్పుడూ ధ్యాసతో ఉంటారన్నారు. 'నేను ఇక్కడికి వస్తుంటే దారిలో ఆరున్నర కోట్లతో కట్టిన కేసీఆర్ కళాభారతిని చూపించారు. మిర్యాలగూడ మంచి కల్చరల్ సెంటర్ కాబట్టి ఎయిర్ కండిషనింగ్‌తో కట్టిన కళాభారతి బిల్డింగ్ ఆయన ఆలోచనలకు దర్పణం లాంటిది' అని సీఎం కేసీఆర్ కితాబిచ్చారు.

## కాంగ్రెస్ కాలంలో ఎప్పుడూ ఉద్యమాలే...

'ఇక్కడ కాంగ్రెస్ పార్టీ వైఖరి, వాళ్ల ఆలోచనల గురించి నేను కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అన్ని సవ్యంగా చేసి ఉంటే మిర్యాలగూడలో చివరి కాల్వలకు నీళ్లు ఎందుకు రావు. ఎప్పుడూ ఉద్యమం ఎందుకు జరుగు... ఊకే అలజడి ఉండేది... ప్రతీసారి కాల్వ నీళ్లు వస్తయా? రావా? అనేదే ఉండేది. ప్రతి పంటకూ ఉద్యమమే ఉండేది.' అని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. 'ఓ సందర్భంలో ఆ రోజు ఉన్నా ప్రభుత్వం నీళ్లు ఇస్తామని చెప్తే రైతులు పంటలేసింగ్రు. మధ్యలో నీళ్లాపేసింగ్రు. నా దగ్గరికి అప్పటి జిల్లా అధ్యక్షుడు తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఇక్కడి రైతుల వస్తే... రైతుందరూ నాగర్జునసాగర్ రాండి అని చెప్పిన. 60,70వేల మంది వచ్చారు. నేను కూడా వచ్చి నిలబడ్డ. 24 గంటల్లో నీళ్లు ఇవ్వకపోతే తూములు బద్దలు కొడ్తమని హెచ్చరించిన. తెల్లారేసరికి నీళ్లు వచ్చినై. పొలాలు పారినై.' అంటూ అప్పటి పరిస్థితులను గుర్తు చేశారు.

## గోదావరి జలాలతో శాశ్వత పరిష్కారం

ఈ ఏడాది సాగర్‌లోకి నీళ్లు రాలేదని... ఇలాంటి ఇబ్బందులు ఇక ముందు ఉండకూడదని బీఆర్ఎస్ ఆలోచిస్తుందని సీఎం కేసీఆర్ చెప్పారు. 'ఇదే విషయం భాస్కర్‌రావు గారికి చెప్పిన. గోదావరిలో పుష్కలంగా నీళ్లున్నయ్. మనం కాళేశ్వరం కట్టుకున్నం. భువనగిరి నుంచి ఆసీఫ్‌నహర్ కాల్వ ద్వారా నల్లగొండ దగ్గరలోని పానగల్ ఉదయ సముద్రానికి నీళ్లు వస్తాయి. ఉదయ సముద్రం నుంచి మన పెద్దదేవులపల్లి చెరువులోకి గోదావరి నీళ్లు తీసుకొని రావచ్చు. దీని ద్వారా శాశ్వతంగా సాగర్ ఆయకట్టుకు నీళ్ల బాధ తీరుంది.' అని సీఎం కేసీఆర్ వెల్లడించారు. గోదావరి జలాలను ఇక్కడి తెస్తే నీళ్లకు ఇబ్బంది లేదు. ఇప్పటికే ఇట్ల నీళ్లు తెచ్చే స్కీం అంతా రెడీగా ఉంది. బీఆర్ఎస్ గెలిస్తే ఈ పని పూర్తి చేస్తుందని, శాశ్వతంగా సాగర్ ఆయకట్టు రైతులకు నీళ్ల పీడ వదిలి పోతందని ప్రకటించారు. మనం ఇట్లా ఆలోచిస్తుంటే ఎంపీ ఉత్తమ్‌కూమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నాడని, రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అంటున్నాడని విమర్శించారు. ఇట్లాంటోళ్లకు ఈ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుతో....

జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు పట్టుబట్టి దామరచర్లలో 30వేల కోట్లతో థర్మల్ పవర్ ప్రాజెక్టు పెట్టించారని సీఎం కేసీఆర్ వివరించారు. ఇక్కడ మనకు ఉన్న కరెంటు ఉత్పత్తి కేంద్రాలన్నీ గోదావరి ఒడ్డున ఉన్నాయని, కృష్ణానది ఒడ్డున ఒక్కటీ లేదని, ఇక్కడే పెట్టాలని అందుకే అల్ట్రామెగా థర్మల్ ప్లాంట్‌ను ఇక్కడ పెట్టినట్లు వివరించారు. ఆ ప్రాజెక్టుకు భూముల విషయంలో, అనుమతుల విషయంలో భాస్కర్‌రావు తీసుకున్న చొరవ బ్రహ్మాండమని చెప్పారు. భాస్కర్‌రావు కోరిక మేరకు స్థానిక యువకులకు ఉపాధి కల్పించే బాధ్యత తనదని చెప్పారు. 'నేను ఒక్కటే మాట మనవి చేస్తా ఉన్నా... ఈ సారి భాస్కర్‌రావును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించండి.. తప్పకుండా వారు కోరిన కోరికలన్నీ నెరవేరుస్తానని మనవి చేస్తున్న' అని సీఎం ప్రకటించారు. మంచి పనుల కోసం తపించే బాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. భాస్కర్‌రావు గెలుపులోనే మిర్యాలగూడ అభివృద్ధి ఉందని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు గురించి సీఎం కేసీఆర్ ప్రస్తావించిన ప్రతిసారి సభాప్రాంగణం చప్పట్లు, ఈలలు, అరుపులు, కేరింతలతో దద్దరిల్లడం విశేషం.

## సీఎం కేసీఆర్‌కు మండలి చైర్మన్ గుత్తా స్వాగతం

మిర్యాలగూడ, అక్టోబర్ 31: పట్టణంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సీఎం కేసీఆర్‌ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణంలోని రవీంద్రనగర్‌లో హెలిప్యాడ్ వద్దకు వెళ్లిన గుత్తా సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని పలుకరించారు.



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

## సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 31: మిర్యాలగూడలో సీఎం కేసీఆర్ పాల్గొన్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంతోపాటు మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, రైతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం కేసీఆర్ టూర్ సాగిందిలా..

- సాయంత్రం 3.57 గంటలకు సీఎం కేసీఆర్ హెలికాప్టర్ మిర్యాలగూడకు చేరుకుంది.
- 4గంటలకు హెలికాప్టర్ నుంచి దిగిన సీఎం కేసీఆర్‌కు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.
- 4.02 గంటలకు ప్రత్యేక బస్సులో సీఎం కేసీఆర్ సభా ప్రాంగణానికి బయల్దేరి 4.15గంటలకు చేరుకున్నారు.
- 4.30 గంటలకు సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించి 4.53 గంటలకు ముగించారు.
- సాయంత్రం 5.01 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకున్న సీఎం కేసీఆర్ 5.04 గంటలకు హెలికాప్టర్ ద్వారా దేవరకొండకు బయల్దేరి వెళ్లారు.